శ్రీ రాఘవేంద్ర



# తెలుగు వారు - తేజోమూర్తులు

# తెలుగువారు – తేజోమూర్తులు

## కందుకూరి వీరేశలింగం పంతులు

"అదేం చిత్రమో గాని తాము శారీరకంగా దుర్బలులైనా జాతిని బలిష్ఠం చేసి దేశాభివృద్ధిని, భాషాభివృద్ధిని సాధించిన మనోబల భీములలో పంతులుగారు ప్రథములు. రెండోవారు గురజాడ వారు. అటువంటి ఉజ్జ్వల చారిత్రకుని ఏ బిరుదుతో వర్ణించినా అది అసమగ్రమే. అయినా నవ్యాంధ్ర నిర్మాతలనే నిర్మించిన వారిగా నేను పంతులుగారిని భావిస్తున్నాను. అభినవాంధ్రకు ఆయన ఆద్యబ్రహ్మ."

*ఆరుద్ర – (సమగ్ర ఆంధ్ర సాహిత్యం)*

ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలను రూపుమాపటానికి కృషి చేసిన సంఘసంస్కర్త, సాహితీరంగంలో ఎంతో కృషి చేసిన గొప్ప రచయిత, నవయుగ వైతాళికుడు కందుకూరి వీరేశలింగం పంతులు గారు.

వీరేశలింగం పంతులుగారి పూర్వీకులు ప్రకాశం జిల్లా కందుకూరు గ్రామంలో ఉండేవారు. వీరు కందుకూరును వదలి రాజమండ్రికి వచ్చి అక్కడ స్థిరపడ్డారు. దానివలన వీరి ఇంటిపేరు కందుకూరు అయిపోయింది. వీరేశలింగం పంతులుగారు రాజమండ్రిలో 16–4–1848న పుట్టారు. వీరి తల్లి పున్నమ్మ. తండ్రి సుబ్బారాయుడు. దురదృష్టవశాత్తు, వీరేశలింగంకు నాలుగు



**కందుకూరి వీరేశలింగం పంతులు**

జననం :

**16-4-1848**

మరణం :

**27-5-1919**

బిరుదులు :

**గద్యతిక్కన**

**రచనలు :**

**ఆంధ్రకవుల చరిత్ర, బ్రాహ్మ వివాహం, వ్యవహార ధర్మబోధిని నాటకాలు రాజశేఖ చరిత్ర (నవల)**

సంవత్సరాల వయస్సులోనే తండ్రి చనిపోయాడు. అయితే వీరేశలింగం నాయనమ్మ, పెదనాన్న అతనిని అల్లారుముద్దుగా పెంచారు. 5వ సంవత్సరంలో బడిలో చేరాడు. అక్కడ బాలరామాయణం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణశతకం, అమరం, ఆంధ్రనామ సంగ్రహం మొదలైన వాటిని చదివాడు. 12వ సంవత్సరంలో రాజమండ్రిలోని ప్రభుత్వ పాఠశాలలో చేరాడు. అన్ని తరగతులు ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. వీరేశలింగంకు 13వ సంవత్సరంలో బాపమ్మ అనే 8 సంవత్సరాల పిల్లతో వివాహం చేశారు. బాపమ్మ పేరును మార్చి ఆమె అత్తగారు రాజ్యలక్ష్మి అని తన అమ్మపేరు పెట్టింది. పాఠశాలలో చదివే రోజులలో మత బోధకుడు, సంఘసంస్కర్త అయిన కేశుబ్ చంద్రసేన్ రాసిన పుస్తకాలు చదివాడు. వాటి ప్రభావంతో విగ్రహారాధన, పూజలు మొదలైన ఆచారాలపై నమ్మకం పోయింది. అంతేకాక దయ్యాలు, భూతాలు మొదలైనవి లేవని ప్రజలను నమ్మించడానికి అర్ధరాత్రి శ్మశానంలో తిరిగాడు.



వీరేశలింగంకు 19 సంవత్సరాల వయస్సులో అతనిని పెంచిన పెదనాన్న చనిపోయాడు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగంలో చేరాలని ప్రయత్నించాడు. కానీ లంచం ఇస్తేనే ఉద్యోగం వస్తుందని తెలిసి ఆ ప్రయత్నం మానుకున్నాడు. న్యాయశాస్త్రం చదివి న్యాయవాద వృత్తిని కొనసాగిద్దామనుకున్నాడు. కానీ ఆ వృత్తిలో కూడా నిజాయితీ పనికిరాదని, అబద్ధాలు ఆడవలసి వస్తుందని తెలిసి, ఆ ప్రయత్నం మానుకున్నాడు. చివరకు ఉపాధ్యాయ వృత్తి మంచిదని, ఉపాధ్యాయుడు అయ్యాడు.

# కాశీనాథుని నాగేశ్వరరావు

స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రపత్రిక, భారతి పత్రికల స్థాపకుడు కళాప్రపూర్ణ కాశీనాథుని నాగేశ్వరరావు.

కాశీనాథుని బుచ్చయ్య, శ్యామలాంబలకు కృష్ణాజిల్లా ఎలకుర్రు గ్రామంలో 1-5-1867 న నాగేశ్వరరావు జన్మించాడు. ఎలకుర్రులో ప్రాథమిక విద్యను పూర్తిచేశాడు. తరువాత మచిలీపట్నంలో ఉన్నత విద్యాభ్యాసం పూర్తి చేశాడు. 1891లో మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో చదువుతున్నపుడు ప్రముఖ విద్యావేత్త అయిన డాక్టర్ రెవరెండ్ మిల్లర్‌తో సన్నిహితంగా ఉండేవాడు. ఆయన ప్రభావం నాగేశ్వరరావుపై పడింది. అదే సమయంలో 'వివేకవర్ధని' పత్రిక తరచు చదివేవాడు. ఆ పత్రికలోని కందుకూరి వీరేశలింగం గారు రాసిన వ్యాసాలు నాగేశ్వరరావు లో సామాజిక సేవ చేయాలనే కోరికను పెంచాయి.

నాగేశ్వరరావుకు ఏదో ఒక వ్యాపారం చేయాలనే కోరిక ఉండేది. వ్యాపారం కోసం కలకత్తా, బొంబాయి నగరాలలో తిరిగాడు. కొన్ని సంస్థలలో ఉద్యోగం చేశాడు. చివరగా బొంబాయిలో విలియం అండ్ కంపెనీ అనే విదేశీ సంస్థలో ఉద్యోగం చేశాడు. ఆ సంస్థ యజమాని తమ స్వదేశానికి తిరిగి వెళుతూ, కంపెనీని నాగేశ్వరరావుకు అప్పగించి వెళ్ళాడు. అప్పుడు కాశీనాథుని నాగేశ్వరరావు బొంబాయిలో 1893లో అమృతాంజన్ లిమిటెడ్ అనే కంపెనీని స్థాపించాడు. నాగేశ్వరరావు స్వయంగా అమృతాంజనాన్ని తయారు చేశాడు. అది చాలా తక్కువ కాలంలోనే ప్రజల ఆదరణ పొందింది.

1907లో సూరత్‌లో భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. ఆ సభలో నాగేశ్వరరావు పాల్గొన్నాడు. ఆ సమావేశ విశేషాలు తెలుగు వారికి తెలిసే అవకాశాలు చాలా తక్కువ అని తెలుసుకున్నాడు. తెలుగులో వార్తల ద్వారా, తెలుగువారిని విజ్ఞానవంతులుగా, చైతన్యవంతులుగా చేయటానికి ఒక పత్రిక



**కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు**

జననం : **1-5-1867**

మరణం : **11-4-1938**

బిరుదులు : **దేశోద్ధారక, విశ్వదాత**

విశేషాంశాలు: **"ఆంధ్రపత్రిక" వ్యవస్థాపకులు "అమృతాంజనం" రూపశిల్పి. 'ఆంధ్ర గ్రంథమాల'ను స్థాపించి అనేక గ్రంథాలను ప్రచురించారు.**

అవసరం అని గుర్తించాడు. 1980లో బొంబాయిలో 'ఆంధ్రపత్రిక'ను స్థాపించాడు. 'ఆంధ్రపత్రిక' వార పత్రికలో నాగేశ్వరరావు రాసిన వ్యాసాలు తెలుగువారిని ఉత్తేజితులను చేశాయి. తరువాత 1914లో మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది. ఆ సమయంలో దేశంలో, ప్రపంచంలో జరుగుతున్న విషయాలు, మారుతున్న పరిస్థితులు తెలుగువారికి తెలియజేయాలని నాగేశ్వరరావు అనుకున్నాడు. 1-4-1914న మద్రాసు నుండి ఆంధ్రపత్రిక దినపత్రికను ప్రచురించటం ప్రారంభించాడు. మద్రాసు నుండి తెలుగు పత్రిక రావటం ఆ రోజుల్లో శుభపరిణామం అని తెలుగు పెద్దలు అనుకున్నారు. స్వాతంత్ర్యోద్యమం విశేషాలను ఆంధ్రపత్రికలో ప్రతిదినం తెలియజేశారు. ఈ విషయాలు తెలుసుకొని ప్రజలు చైతన్యవంతులు కావాలని, నాగేశ్వరరావు తన ఆంధ్రపత్రిక కాపీలను రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రంథాలయాలకు ఉచితంగా సరఫరా చేశాడు. మద్రాసు రాష్ట్రంలో కలిసివున్న తెలుగువారందరికీ ప్రత్యేకంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని భావించి అందుకు కొండా వెంకటప్పయ్య పంతులు, అయ్యదేవర కాళేశ్వరరావు మొదలైన వారంతా కృషి చేశారు. ఆ సమయంలో కాశీనాథుని నాగేశ్వరరావు కూడా ఆంధ్ర పత్రిక ద్వారా ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం యొక్క అవసరం తెలియజేసి, ప్రజలను ఉత్తేజపరిచాడు. ఆంధ్రోద్యమం గురించి ప్రచారం చేశాడు. అదే విధంగా ఆంధ్రులకు ప్రత్యేకంగా విశ్వవిద్యాలయం ఉండాలని పత్రిక ద్వారా ప్రచారం చేశాడు. ఆంధ్రపత్రిక కృషి వలన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయటం జరిగింది. 1924లో 'భారతి' అనే పేరుతో సాహిత్య మాసపత్రికను స్థాపించాడు. ఈ పత్రికలో సాహిత్యం, కళలు, భాష గురించిన అనేక విషయాలు వ్యాసాలుగా, కవితలుగా ప్రచురించబడేవి. 'భారతి' పత్రిక ద్వారా తెలుగువారిలో భాషపట్ల, దేశం పట్ల ఉన్న అభిమానాన్ని పెంపొందించాడు.



# న్యాపతి సుబ్బారావు పంతులు

స్వాతంత్ర్య సమరయోధుడు, 'ది హిందూ' దినపత్రిక స్థాపకులు, ఇండియన్ బ్యాంక్ వ్యవస్థాపకుడు న్యాపతి సుబ్బారావు పంతులు.

న్యాపతి సుబ్బారావు పంతులు 14-1-1856న నెల్లూరులో వీరరాఘవరావు, రంగమ్మ దంపతులకు పుట్టాడు. సుబ్బారావు తండ్రి వీర రాఘవరావు మద్రాస్ ప్రభుత్వంలో కస్టమ్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేవాడు. సుబ్బారావు విద్యార్థి దశలోనే మంచి పేరు తెచ్చుకున్నాడు. క్రమశిక్షణ కలిగినవాడు, శ్రద్ధగా చదివే వాడని పాఠశాల ఉపాధ్యాయులు మెచ్చుకొనేవారు. మెట్రిక్యులేషన్ పూర్తి అయ్యాక మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో చేరాడు. 1876లో బి.ఏ. పూర్తి చేశాడు. తరువాత అధ్యాపక వృత్తిని చేపట్టాడు. మూడు సంవత్సరాల తరువాత న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. బార్‌లో స్థానం పొందిన తరువాత 1880లో రాజమండ్రిలో న్యాయవాద వృత్తిని చేపట్టాడు. న్యాయవాదిగా మంచిపేరు తెచ్చుకున్నాడు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా గౌరవ మేజిస్ట్రేట్‌గా పనిచేశాడు. రాజమండ్రిలో సుబ్బారావు పంతులుకు కందుకూరి వీరేశలింగం గారితో పరిచయం ఏర్పడింది. వీరేశలింగం గారి ప్రభావంతో సుబ్బారావు పంతులు సాహితీ రంగంలోకి, సామాజిక సేవా రంగంలోకి అడుగుపెట్టాడు.



**న్యాపతి సుబ్బారావు పంతులు**

జననం :

**14-1-1856**

మరణం :

**15-1-1941**

న్యాపతి సుబ్బారావు పంతులుకు మొదటి నుండి సాహిత్యం అంటే ఇష్టం. తెలుగు సాహిత్యం, జర్నలిజం అంటే చాలా ఇష్టపడేవాడు. మద్రాసు క్రైస్తవ కళాశాలలో చదువుకొనే రోజులలోనే సుబ్బారావు పంతులు తన మిత్రులైన జి. సుబ్రహ్మణ్య అయ్యర్, యమ్. వీరరాఘవాచారి అయ్యర్‌తో కలిసి 1878లో 'ది హిందూ' అనే ఆంగ్లపత్రికను స్థాపించాడు. ఇదే కాకుండా తెలుగులో 'చింతామణి', ఇంగ్లీషులో 'ఇండియన్ ప్రోగ్రెస్' అనే పత్రికలు స్థాపించాడు. చింతామణికి కందుకూరి వీరేశలింగం పంతులు గారు సంపాదకులుగా ఉన్నారు. ఆంగ్లసాహిత్యానికి పోటీగా తెలుగు సాహిత్యం పెంపొందాలని సుబ్బారావు పంతులు 'తెలుగు రచయితలను ప్రోత్సహించాడు. 1894లో చింతామణి పత్రిక ద్వారా ప్రతి సంవత్సరం తెలుగులో నవలా రచన పోటీ పెట్టి, ఉత్తమ నవలకు బహుమతి ఇచ్చేవాడు. న్యాపతి సుబ్బారావుకు 'భగవద్గీత' అంటే చాలా ఇష్టం. దానిని ప్రతి దినం చదవటమే కాక, భగవద్గీత పుస్తకాలను విద్యార్థులకు పంచి, వారిని చదవమనేవాడు. సుబ్బారావు పంతులు 'సగ్రహ రామాయణాన్ని' రాశాడు.



న్యాపతి సుబ్బారావు చిన్న వయసులోనే రాజకీయ రంగంలో ప్రవేశించాడు. 1885లో బొంబాయి (ప్రస్తుతం ముంబాయి) లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు హాజరయ్యాడు. 1892 లో మద్రాస్ శాసనసభ సభ్యునిగా ఎన్నికయ్యాడు. 1894లో

# యల్లాప్రగడ సుబ్బారావు

భారతదేశానికి చెందిన వైద్యశాస్త్రజ్ఞులలో ప్రసిద్ధి చెందిన వ్యక్తి యల్లాప్రగడ సుబ్బారావు.



యల్లాప్రగడ
సుబ్బారావు
జననం :
12-1-1895
మరణం :
9-8-1948

పరిశోధనలు:
1. డాక్టర్ ఫిస్కేతో కలిసి 'ఫిస్కే - సుబ్బారావు ప్రిన్సిపల్'ని రూపొందించి, జీవ రసాయన శాస్త్రరంగంలో కీర్తి గడించిన వాడు.
2. ఫాస్ఫో క్రయాటిన్, ఫోలిక్ యాసిడ్, హెట్రజాన్ మొదలగు వ్యాధి నివారణ మందులు

యల్లాప్రగడ సుబ్బారావు ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో 12-1-1895న జన్మించాడు. సుబ్బారావు తండ్రి జగన్నాథం ఒక చిరుద్యోగి సుబ్బారావు ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య పూర్తి అయ్యేసరికి జగన్నాథం పదవీవిరమణ చేశారు. ఆయన ఆర్థిక ఇబ్బందులతో సుబ్బారావును ఉన్నత విద్యకు పంపటానికి వెనుకంజ వేశారు. తల్లి పట్టుబట్టి, కుమారుని రాజమండ్రికి పంపి మెట్రిక్యులేషన్ చదివించారు. కాని తండ్రి మరణంతో సుబ్బారావు చదువుఆగిపోయింది. తల్లి తన మంగళసూత్రాలు అమ్మి సుబ్బారావును మద్రాసుకు పంపింది. మెట్రిక్ తప్పిన సుబ్బారావు మద్రాసులో హిందూ ఉన్నత పాఠశాలలో చేరాడు. మెట్రిక్‌లో ఉత్తీర్ణుడయ్యారు. సంఘ సంస్కర్త చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి ప్రభావం ఈయనమీద ఉన్నది. మద్రాసులో చదివే సమయంలో మద్రాస్‌లోని మైలాపూర్‌లోని రామకృష్ణ మిషన్ అంటే ఇష్టం ఏర్పడింది. వైద్యం నేర్చుకొని, రామకృష్ణమిషన్ లో చేరి సన్యాసిగా అందరికి వైద్యసేవలు చేయాలనుకున్నాడు. సుబ్బారావు ఇంటర్ మీడియట్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. సుబ్బారావు ఇంటర్‌మీడియట్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. సుబ్బారావు

తల్లి, బంధువుల సహకారంతో అతనిని మద్రాస్ మెడికల్ కాలేజీలో చేర్పించింది.

సుబ్బారావు కళాశాలలో చదివేరోజులలో విదేశీ వస్తువుల బహిష్కరణ ఉద్యమం వచ్చింది. గాంధీజీ పిలుపు మేరకు, సుబ్బారావు విదేశీ బట్టలను వదిలిపెట్టి, ఖద్దరు బట్టలతో కళాశాలకు వెళ్ళాడు. కళాశాల యాజమాన్యం ఆగ్రహించింది. అంతలో సుబ్బారావు సోదరుడు పురుషోత్తం చనిపోయాడు. వారం రోజుల లోపే మరొక సోదరుడు కృష్ణమూర్తి చనిపోయాడు. ఇరువురు సోదరులు స్ప్రూవ్యాధితో మరణించారు. ఇద్దరు సోదరులు ఒకే వ్యాధితో చనిపోవటంతో సుబ్బారావు ఆ వ్యాధికి మందు కనుగొనాలనే నిశ్చయానికి వచ్చాడు. దానికోసం ఎన్ని అవరోధాలు వచ్చినా విద్యను కొనసాగించాలని అనుకున్నాడు. మద్రాసులోని మెడికల్ కళాశాలలో ఎల్.ఐ.యం. పూర్తిచేశాడు. ఆయుర్వేద వైద్యులు ఆచంట లక్ష్మీపతి గారి వద్ద ఆయుర్వేదం నేర్చుకున్నాడు. ఆయుర్వేద హాస్పిటల్‌లో ఉద్యోగం చేశాడు. అప్పుడు ఆయన జీతం నెలకు 60 రూపాయలు.



1925లో సుబ్బారావుకు అతిసార వ్యాధి వచ్చి చాలా నీరసించాడు. ఆ సమయంలో మద్రాసులో ఉన్న ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు ఆచంట లక్ష్మీపతిగారు సుబ్బారావుకు వైద్యం చేసి, వ్యాధిని నివారించారు. ఈ వ్యాధినే 'ఉష్ణమండల స్ప్రూ' గా నిర్ధారించారు. ఉష్ణ ప్రాంతాలలో వస్తున్న వ్యాధులకు సరైన మందులు లేక చాలా

# అడవి బాపిరాజు

స్వాతంత్ర్య సమరయోధుడు, చిత్రకారుడు, రచయిత, నటుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అడవి బాపిరాజు.

అడవి బాపిరాజు 8-10-1895న పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరంలో పుట్టాడు. బాపిరాజు తండ్రి కృష్ణయ్య, తల్లి సుబ్బమ్మ. భీమవరంలోని హైస్కూలులో బాపిరాజు పాఠశాల విద్యను పూర్తి చేశాడు. తరువాత రాజమండ్రిలోని ఆర్ట్స్ కళాశాలలో చేరి బి.ఏ. పూర్తి చేశాడు. ఆ సమయంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆస్వాల్డ్ కూల్డ్రే. కూల్డ్రే గొప్పకవి. చిత్రకారుడు కూడా. ఈయన బాపిరాజులోని కళానైపుణ్యాన్ని గుర్తించాడు. దీనివలన బాపిరాజు చిత్రకళలో నైపుణ్యం సంపాదించాడు. బి.ఏ. పూర్తిఅయిన తరువాత జాతీయోద్యమంలో పాల్గొన్నాడు. 1922లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొని ఒక సంవత్సరం కారాగారంలో ఉన్నాడు. తరువాత మచిలీపట్నం లోని ఆంధ్ర జాతీయ కళాశాలలో చేరి చిత్రలేఖనం నేర్చుకున్నాడు. బాపిరాజు గురువు ప్రమోద కుమార ఛటర్జీ. వీరు బాపిరాజుకు చిత్రకళలో, శిల్పకళలో నైపుణ్యం కల్పించారు. బాపిరాజు జాతీయ కళాశాలలో చిత్రలేఖనంలో శిక్షణ పూర్తి అయినాక, మద్రాసులోని లా కళాశాలలో చేరి బి.ఎల్. డిగ్రీ సంపాదించాడు. తరువాత భీమవరానికి వచ్చి న్యాయవాద వృత్తిని చేపట్టాడు. అయితే న్యాయవాదిగా ఒక సంవత్సరం పనిచేశాడు. తరువాత 1934లో



**అడవి బాపిరాజు**

జననం : **8-10-1895**

మరణం : **22-9-1952**

రచనలు : **గోనగన్నారెడ్డి, కోణంగి, హిమబిందు నారాయణరావు మొ॥వి రచనలు**

విశేషాంశము : **పాటల రచయిత, ప్రసిద్ధ చిత్రకారుడు కూడా**

మచిలీపట్నంలో తాను చదివిన కళాశాల అయిన ఆంధ్ర జాతీయ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమింపబడ్డారు. 1939 వరకు ఆ పదవిలో ఉన్నారు. ఆ సమయంలో బాపిరాజుకు చిత్ర పరిశ్రమలో పనిచేసే అవకాశం వచ్చింది. కళలపై అభిమానం కలిగిన బాపిరాజు ఆ అవకాశాన్ని వదులుకోలేదు. తెలుగు చిత్రరంగంలోకి కళాదర్శకునిగా ప్రవేశించాడు. ఆ రోజుల్లో చిత్రాలకు కళాదర్శకుడు అని ప్రత్యేకంగా ఎవరూ ఉండేవారు కారు. బాపిరాజు మొదటసారిగా చిత్రాలకు కళా దర్శకుడుగా ఉండి, కళాదర్శకునికి చిత్రపరిశ్రమలో ఒక గుర్తింపును తెచ్చాడు. సి. పుల్లయ్య నిర్మించిన సతీ అనసూయ, ధ్రువ విజయం, మీరాబాయి సినిమాలకు బాపిరాజు కళాదర్శకునిగా పనిచేశాడు. బాపిరాజు కళా దర్శకత్వంలో పల్నాటియుద్ధం కూడా విడుదల అయింది. అయితే బాపిరాజు చిత్ర పరిశ్రమలో ఎక్కువ కాలం లేడు. కళా దర్శకత్వం మానేసి 1943లో హైదరాబాదు నుండి ప్రచురింపబడుతున్న 'మీజాన్' అనే దినపత్రిక సంపాదకునిగా పనిచేశాడు. మీజాన్ పత్రిక సంపాదకునిగా 1946 వరకు పని చేశాడు.



చిన్నప్పటి నుండి కవితలు వ్రాసే అలవాటు ఉన్న బాపిరాజు మీజాన్ పత్రికలో సీరియల్‌గా నవలలను ప్రచురించాడు. ఆ తరువాత ఆ సీరియళ్ళను పుస్తకాలుగా ప్రచురించారు. బాపిరాజు పత్రికా సంపాదకునిగా పత్రికా రంగంలో అనేక మార్పులు తెచ్చాడు. హైదరాబాద్ సంస్థానాధిపతి నిజాం నిరంకుశ పాలనను, రజాకార్ల

# డాక్టర్ మర్రి చెన్నారెడ్డి

పరిపాలనాదక్షుడు, అనేక రాష్ట్రాలలో గవర్నర్‌గా పనిచేసిన రాజకీయ నాయకుడు మర్రి చెన్నారెడ్డి.

మర్రి చెన్నారెడ్డి తండ్రిపేరు లక్ష్మారెడ్డి. తల్లి బుచ్చమ్మ. చెన్నారెడ్డి 13-1-1919లో హైదరాబాద్ రాష్ట్రంలో ఇప్పటి మొయినాబాద్ మండలానికి చెందిన పెదమంగళారం గ్రామంలో జన్మించాడు. 1941లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి యం.బి.బి.యస్. పట్టా పొందాడు. విద్యార్థి దశలోనే ఆంధ్ర యువజన సమితిని స్థాపించాడు. స్టూడెంట్ కాంగ్రెస్ ఏర్పాటు చేశాడు. అనేక విద్యార్థి సంఘాలతో, యువజన సంఘాలతో, సామాజిక, విద్య, సాంస్కృతిక, కళారంగాలకు చెందిన సంఘాలతో సంబంధం ఉన్నది. ఒక వారపత్రికకు సంపాదకత్వం వహించాడు. అనేక పత్రికలకు వ్యాసాలు రాసేవాడు.

హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో పాల్గొన్నాడు. ఆ సందర్భంలో తన వైద్యవృత్తిని కూడ మానేశాడు. 1942లో ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి అయ్యాడు. 1946లో రాష్ట్ర కాంగ్రెస్ కమిటి సభ్యుడుగా, హైదరాబాద్ నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు. ఆంధ్ర ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీకి అనేక సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు.

చెన్నారెడ్డి 1950లో ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యునిగా నియమించబడి, తరువాత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి విప్‌గా



మర్రి చెన్నారెడ్డి

జననం :

13-1-1919

మరణం :

2-12-1996

పనిచేశాడు. ఆనాటి పార్లమెంటులో అందరికంటె చెన్నారెడ్డి చిన్నవాడు. అప్పుడు అతని వయస్సు 31 సంవత్సరాలు. 1952లో జరిగిన సాధారణ ఎన్నికలలో చెన్నారెడ్డి హైదరాబాద్ నియోజకవర్గం నుండి పోటీచేసి గెలిచాడు. అప్పుడు హైదరాబాద్ రాష్ట్రానికి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన మంత్రివర్గంలో చెన్నారెడ్డికి స్థానం దక్కింది. చెన్నారెడ్డి 1952 నుండి 1956 వరకు ఆహారం మరియు వ్యవసాయం, ప్రణాళిక మరియు పునరావాస శాఖ మంత్రిగా పనిచేశారు. చెన్నారెడ్డి మంత్రిగా ఉన్నపుడు 1953లో రోమ్‌లో F.A.O. ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ వ్యవసాయదారుల సమావేశానికి భారత ప్రతినిధిగా వెళ్ళాడు. 1955లో కూడ రోమ్‌లో జరిగిన వ్యవసాయదారుల సమావేశానికి చెన్నారెడ్డి ఉప నాయకత్వంలో భారత ప్రతినిధివర్గం హాజరయ్యింది.



1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించినప్పుడు జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో చెన్నారెడ్డి వికారాబాద్ నియోజకవర్గం నుండి సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఆ సమయంలో ముఖ్యమంత్రి స్థానానికి జరిగిన పోటీలో చెన్నారెడ్డి తన మద్దతును బెజవాడ గోపాలరెడ్డికి ప్రకటించాడు. కాని నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. దానితో చెన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీకి, శాసనసభ కార్యక్రమాలకు దూరంగా ఉన్నాడు. తరువాత 1957లో మరల శాసనసభలో ప్రవేశించాడు.

1957 - 62 మధ్యకాలంలో శాసనసభలో పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ సభ్యునిగా, ఎస్టిమేట్ కమిటీకి ఛైర్మన్‌గా, ఆంధ్రప్రదేశ్

# రావూరి భరద్వాజ

చిన్న కథల రచయితగా, నవలా రచయితగా పేరుపొందిన జ్ఞానపీఠ పురస్కార గ్రహీతులు రావూరి భరద్వాజ.

భరద్వాజ ఈనాటి ఆంధ్రప్రదేశ్‌లో నాటి హైదరాబాద్ సంస్థానానికి చెందిన కృష్ణాజిల్లాలోని నందిగామ తాలూకాకు చెందిన కంచికచర్లకు దగ్గరగా ఉండే మొగులూరు గ్రామంలో 5-7-1927న జన్మించాడు. భరద్వాజ తండ్రి రావూరి కోటయ్య. తల్లి మల్లికాంబ. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పాఠశాల విద్యాభ్యాసం కూడ పూర్తి చేయలేదు. 8వ తరగతి వరకే చదివాడు. అనేక రకాల పనులు చేసి, జీవనం సాగించాడు. తెనాలిలో ఒక ప్రెస్సులో పనిచేశాడు. 1946లో నెల్లూరు వెళ్ళి 'జమీన్‌రైతు' వారపత్రికలో ఉపసంపాదకుడుగా చేరాడు. 1948లో 'దీనబంధు' అనే వారపత్రిక నిర్వహణా బాధ్యతలు తీసుకున్నాడు. తరువాత జ్యోతి, అభిసారిక, సమీక్ష, సినిమా, చిత్రసీమ, యువ పత్రికలలో అనేక రకాల పనులుచేశారు. తరువాత ఫౌంటెన్ పెన్నులు తయారు చేసే కంపెనీలో ఉద్యోగం చేశాడు. సేల్స్‌మెన్‌గా పనిచేస్తూ, యాజమాన్యంతో విభేదించి ఆ ఉద్యోగం మానేశాడు. కొంతకాలం ఖాళీగా ఉన్న భరద్వాజకు ఆకాశవాణి కేంద్రంలో ఉద్యోగం మంచి అవకాశం .

1959లో ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంలో ప్రూఫ్ రీడర్ ఉద్యోగంలో చేరాడు. తరువాత కాలక్రమేణా ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్త అయ్యాడు. 1987 వరకు ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంలో పనిచేసి, తరువాత పదవీ విరమణ చేశాడు.

రావూరి భరద్వాజ 16 సంవత్సరాల వయస్సులోనే కథలు, జానపద కథలు రాశాడు.



**రావూరి భరద్వాజ**

జననం : **5-7-1927**

మరణం : **18-10-2013**

బిరుదులు : **సోవియట్ ల్యాండ్ అవార్డు**

రచనలు : **500పైగా కథల రచయిత**

**ఉడతమ్మ ఉపదేశం (కథా సంపుటి)**

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Teluguvaru+Tejomurtulu**

* * *